


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 105, పేజీలు - 08

బుధవారం, జులై 14, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కేసీఆర్‌కు చెక్.?

## - ప్లాన్ చేసిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నేతలు రోజుకు ఒక అంశం పైన రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన కాస్త సానుకూలత వచ్చింది.

### రేవంత్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న కేటీఆర్, హరీష్ రావులు

ఇక ఆ తర్వాత వరుసగా రేవంత్ రెడ్డి బృందం పెట్టుబడుల కోసం విదేశాలలో పర్యటించడం కూడా ఓ రకంగా తెలంగాణ రాష్ట్రానికి సానుకూల అంశమే. అయితే వీటి పైన ప్రజల ఫోకస్ పడకుండా రేవంత్ సర్కార్ ను తమదైన శైలిలో టార్గెట్ చేస్తున్నారు కేటీఆర్, హరీష్ రావులు. కేటీఆర్, హరీష్ రావు చేసే వ్యాఖ్యలను తిప్పి కొట్టడంలో రేవంత్ క్యాబినెట్ మంత్రులు ఫెయిల్ అవుతున్నారు.

### బీఆర్ఎస్ కు చెక్ పెట్టేలా ప్లాన్ చేసిన రేవంత్

ఇక ఈ క్రమంలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ దూకుడుకు చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా దానికోసం ఒక ప్లాన్ కూడా రెడీ చేసినట్టుగా సమాచారం. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వచ్చిన వెంటనే మరొకమారు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని, ఈ చేరికలతో బిఆర్ఎస్ నేతలకు షాక్ ఇవ్వాలని రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

6లో ▶



# కోల్‌కతా డాక్టర్‌పై హత్యాచారం కేసు సీబీఐకి బదిలీ

## - భారీ ఆందోళనల వేళ హైకోర్టు ఆదేశాలు

**కలకత్తా (ప్రశ్న న్యూస్)** బెంగాల్‌లో కొద్ది రోజుల క్రితం ఓ జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం ఆపై హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా జూడాలు మెడికల్ సిబ్బంది నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు తమ విధులకు స్వస్తి పలికారు. వెంటనే ఘటనపై విచారణ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా హతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఒక వారంలోగ పోలీసులు కేసును పరిష్కరించకపోతే సీబీఐకి అప్పగిస్తామని చెప్పారు. అయితే పరిస్థితి చేదాటి పోతుండటంతో కేసు హైకోర్టుకు చేరింది. ఆర్‌జీ కార్

6లో ▶

# ప్రతి పిల్లోడు బడిలోనే ఉండాలి

## - అధికారులకు చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో బడికి వెళ్లే వయసులో ఉన్న ఏ పిల్లోడు బయట ఉండకూడదని విద్యాశాఖ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాలని, వాటిలో ప్రతి పిల్లోడు చదువుకునేలా చేయడం ప్రథమం అని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య తగ్గిపోవడంపై కూడా ఆరా తీశారు. రాష్ట్రంలోని విద్యాశాఖ పనితీరుపై మంత్రుల సమక్ష్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇందులో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సందర్భంగా రాష్ట్రంలో ఉన్న టీచర్ల కొరతను అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో ఎక్కడా కూడా టీచర్ల కొరత లేకుండా చూస్తామని, అందుకోసం వాలంటీర్ టీచర్లను నియమించుకోవాలని గతంలోనే ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆ నియామకాలు ఎంత ఎంత వరకు వచ్చాయో కూడా అడిగి తెలుసుకున్నారు.

### ఉత్తమ ఫలితాలే లక్ష్యం

"విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలి. ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలి. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32 వేల కోట్లు ఖర్చుచేస్తోంది. క్షేత్రస్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో

6లో ▶

# రెండు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

## - మళ్లీ వైసీపీ విజయం ఖాయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రెండు నెలల్లోనే ఏపీలో సంకీర్ణ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉండి ఉంటే పథకాలన్నీ ఇప్పటికే ప్రజలకు చేరి ఉండేవని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులు ప్రతి ఇంట్లో కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. మళ్లీ మా పార్టీ గెలుపు ఖాయమని జగన్

6లో ▶

# హైదరాబాద్ ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుపై సర్కార్ స్పెషల్ ఫోకస్

## - భూసేకరణపై కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి డెడ్ లైన్
## - మార్కెట్ విలువ ప్రకారమే రైతులకు పరిహారం ఇవ్వాలని ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు నిర్మాణంపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో సర్కారు చక చకా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఆయా కలెక్టర్లను సీఎస్ శాంతి కుమారి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు కోసం అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2వ వారంలోగా పూర్తి చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం (ఆగస్టు 13న) సచివాలయంలో సీఎస్ శాంతి కుమారి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శాంతి కుమారి.. ప్రతిష్టాత్మక ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రాష్ట్రంలోనే ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సబంధించి వివిధ దశల్లో

6లో ▶

# మూడో ప్రపంచ యుద్ధమేనా.?

- హమాస్, హెజ్బొల్లా అగ్రనేతల హత్యలతో ఉద్రిక్తతలు
- నివురుగప్పిన నిప్పులా మారిన పశ్చిమాసియా
- గాజాలో కాల్పుల విరమణకు మళ్లీ చర్చలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయేల్‌పై ఇరాన్ దాడికి సమయం ఆసన్నమైందని అగ్రరాజ్యం అమెరికా హెచ్చరికలు చేసింది. రాబోయే రోజుల్లో ఇరాన్ లేదా దాని ప్రాక్సీలు దాడులు తీవ్రతరం కావచ్చన్న నిఘా వర్గాల నివేదికలను శ్వేతసౌధం ఉటంకించింది. ఈ వారంలోనే టెల్ అవీవ్‌పై దాడులు జరిగే అవకాశం ఉందని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి జాన్ ఎఫ్ కిర్బీ తెలిపారు. ప్రతీకార దాడిని ఊహించిన ఇజ్రాయేల్.. వాటిని ఎదుర్కొడానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో అమెరికా హెచ్చరికలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత రెండు వారాలుగా పశ్చిమాసియాలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. గత నెలలో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాను ఇరాన్‌లోనూ,

6లో ▶

## ప్రభుత్వ హాస్టల్స్‌లో ఏసీబీ అధికారుల రైడ్స్

2లో ▶

# రైతు రుణమాఫీ అంతా బూటకమే

## - విధివిధానాల పేరుతో లక్షల మందిని తప్పించారు

- రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు వారి తరఫున బీజేపీ పోరాటం
- తెలంగాణలో 30 లక్షల మందికి రుణమాఫీ జరగలేదని విమర్శ
- రైతులకు ప్రధానంగా నాలుగు హామీలు ఇచ్చారన్న ఈటల రాజేందర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ అంతా బూటకమేనని, లక్షల మంది రైతులను లబ్దిదారుల జాబితా నుంచి తొలగించారని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు.

6లో ▶

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కంపెనీ విస్తరణ

- కొత్త క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన 6లో ▶
- ఒప్పందం చేసుకున్న 10 రోజులకే శంకుస్థాపన
- ఇప్పటికే 5 క్యాంపస్‌లుండగా, మరో కొత్త క్యాంపస్



# తీర్పు మరోసారి వాయిదా

- వినేష్ రజత పతకంపై కొనసాగుతున్న సస్పెన్స్
- తీర్పును మరోసారి వాయిదా వేసిన సీఏఎస్
- ఆగస్టు 16న తీర్పు వెలువరిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పారిస్ 2024 ఒలింపిక్స్‌లో 100 గ్రాముల అధిక బరువు కారణంతో ఫైనల్ బౌట్ ఆడకుండా భారత రెజ్లర్ వినేష్ ఫొగాట్ అనర్హత వేటుకు గురైన అంశం భారత అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసింది. 50 కిలోల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో ఫైనల్ చేరిన తర్వాత

6లో ▶

# కేజ్రీవాల్, కవితకు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్, భీఆర్ఎస్ నేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఇద్దరి కస్టడీని

6లో ▶

# ప్రభుత్వ హాస్టల్స్‌లో ఏసీబీ అధికారుల రైడ్స్

## – తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు – అక్రమాల నేపథ్యంలో విస్తృతంగా సోదాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ హాస్టల్స్ టార్గెట్‌గా తెలంగాణ వ్యాప్తంగా ఏసీబీ రైడ్స్ జరుగుతున్నాయి. ఇవాళ ఉదయం నుంచి ఏసీబీ అధికారులు హాస్టల్స్‌లో తనిఖీలు ముమ్మరం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఎస్సీ, మైనార్టీ, బీసీ హాస్టల్స్‌లో తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. 33 జిల్లాల్లోని ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఏసీబీతో పాటు లీగల్ మెట్రాలాజీ, శానిటేషన్, ఫుడ్ఇన్స్పెక్టర్, పే అండ్ అకౌంట్స్ శాఖల అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు ? రికార్డుల్లో ఎంత మంది విద్యార్థుల వివరాలు ఉన్నాయి? ఆహార నాణ్యత, విద్యార్థులకు హాస్టల్స్‌లో అందుతున్న సౌకర్యాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. రికార్డులను పరిశీలించటంతో పాటు విద్యార్థులతోనూ ముఖాముఖి మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీసి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ తనిఖీలు నేటి సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ హాస్టల్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని గత కొంత కాలంగా ఆరోపణలు వస్తున్నాయి. తప్పుడు బిల్లులతో కొందరు అధికారులు విద్యార్థులకు అందించాల్సిన ఆహారం, ఇతర వస్తువులు పక్కదారి పట్టిస్తూ సర్కార్ ఖజానాకు గండి కొడుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. అలాగే హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారంలోనూ నాణ్యత ఉండట్లేదని.. ఈ మధ్య కాలంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఏసీబీ రైడ్స్ జరుగుతున్నట్లు తెలిసింది. కాగా, ఈ





తనిఖీలపై ఏసీబీ డీఎస్పీ సాంబయ్య స్పందించారు. గురుకులాల్లోనూ తనిఖీలు కొనసాగిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా చూపిస్తున్నారన్నారు. కానీ లెక్కలు చూస్తే చాలా తేడాలున్నాయని చెప్పారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వటం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. టాయిలెట్లు కూడా శుభ్రం లేవని.. చాలా దుర్గంధంగా మారాయిని అన్నారు. చాలా హాస్టళ్లలో వాటల్ లీకేజీలు ఉన్నాయని.. విద్యార్థుల స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా, ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు సాయంత్రానికి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్త తనిఖీల తర్వాత వివరాలు వెల్లడి కానున్నాయి.

# ఖమ్మం గుండెల్లో పొంగులేటి శీనన్న

## – యువతలో మాస్ ఫాలోయింగ్

**– బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తు చేసిన శ్రీనివాస్ రెడ్డి**

**– కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు ఊదిన నేత**

**– ఖమ్మం కాంగ్రెస్'కు మేరు నగధీరుడు**

**వెంపటి విజయ్ కుమార్ – ప్రశ్న న్యూస్**



పొంగులేటిని శీనన్న శీనన్న అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు, అభిమానులు ఎంతో ప్రేమగా పిలుచుకుంటారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఓటమి ఎరుగని నేత. అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీని గత సాధారణ ఎన్నికల్లో ముప్ప తిప్పలు పెట్టి నామరూపాలు లేకుండా చేసిన నాయకుడు.

### బీఆర్ఎస్' ఓటమికి పొంగులేటి నాంది..

తాను ఎన్నికల్లో సవాల్ విసిరినట్టే బీఆర్ఎస్ పార్టీకి ఒక్క భద్రాచలం స్థానం తప్ప అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని కాంగ్రెస్ అధిష్టానానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రజాప్రతినిధి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. దీంతో అనుకున్నట్టుగానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిలువరించారన్న పేరు సాధించారు.

### కీలకమైన శాఖలకు మంత్రి...

పాలేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్'లో మంత్రి పదవి వరించింది. అంతేనా కీలకమైన శాఖలను సైతం ఆయన దక్కించుకున్నారంటే అందుకు కారణం ఆయన సామర్థ్యం, సమర్థత, శాఖల నిర్వహణ సత్తా అని చెప్పక తప్పదు. గతంలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యేగా గెలవకపోయినా, మంత్రిగా పనిచేయకపోయినా 2023 ఎన్నికల్లో మాత్రం విజయదుందుభి మోగించి రెవెన్యూ, హౌసింగ్, సమాచార ప్రసార శాఖలను నిర్వహిస్తున్నారు.

### బీఏ చదివిన పొంగులేటి...

ఖమ్మం జిల్లాలోని నారాయణపురంలో 1959 నవంబర్ 4న జన్మించారు. 1984లో కల్లూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ వరకు చదువుకున్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా విధానంలో బీఏ సైతం పూర్తి చేశారు.
1985లో ఎన్టీఆర్ హయాంలో పేరువంచ మేజర్ పై క్రాస్ వాల్ నిర్మాణం చేపట్టారు. దీంతో దాదాపుగా 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్ గా ప్రస్థానం మొదలెట్టిన పొంగులేటి, ప్రభుత్వం తరపున ఎన్నో నిర్మాణాలు చేపట్టారు.

### పొంగులేటిది కాంగ్రెస్ రక్తమే...

తొలుత కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తర్వాత వివిధ హోదాల్లో పార్టీ కోసం పనిచేశారు. 2013లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయి కొంతకాలం తర్వాత వైసీపీ తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇక 2014లో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై భారీ విజయం సాధించారు.

### బీఆర్ఎస్ మోసం...

అనంతరం ప్రత్యేక రాష్ట్రం కారణగా వైసీపీ ఏపీ రాజకీయాలకు మాత్రమే పరిమితం అవడంతో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు పొంగులేటి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 లోక్ సభ



ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సహకరించారు.

### రాహుల్ సమక్షంలో హస్తం గూటికి...

అయినప్పటికీ గులాబీ పార్టీ పొంగులేటి సేవలను మాత్రం గుర్తించలేదు. ఇక చేసేదేం లేక విసుగు చెంది ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీపై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.
ఈ కారణంగా పొంగులేటిని గులాబీ పార్టీ సస్పెండ్ చేసింది. తర్వాత 2023 జులై 2న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జన గర్జనలో రాహుల్ గాంధీ సమక్షంలో హస్తం గూటికి చేరారు.
2023 అసెంబ్లీ ఎన్నికల కోసం టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్'గా పొంగులేటికి పెద్ద పదవే వరించింది. ఈ మేరకు కాంగ్రెస్ బాధ్యతలను అప్పగించింది.

### సంబురాల్లో ఖమ్మం...

ఆ ఎన్నికల్లో పాలేరు నుంచి గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ జీవితంలో తొలిసారిగా మంత్రిగా ప్రమాణం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నిత్యం జనంలో ఉండే పొంగులేటికి, సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్'లో మంత్రి పదవి దక్కడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పండగ చేసుకోవడం విశేషం.

# ధర్మారం గ్రామాన్ని సందర్శించిన

# జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ

## డెంగ్యూ మలేరియా పై విద్యార్థులకు అవగాహన సదస్సు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**డిచ్ పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిచ్ పల్లి మండలం ధర్మారం గురుకుల పాఠశాలలో, మూడు హాస్టల్లో విద్యార్థులకు డెంగ్యూ మలేరియా పై అవగాహన కల్పించి దోమల బారిన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అందించామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ ధర్మారం గ్రామాన్ని అకస్మాత్తుగా సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారికి గ్రామపంచాయతీ వద్ద వైద్య శిబిరం నిర్వహించి రక్త నామములను సేకరించి జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యులు సూచించిన మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్.తుకారం రాథోడ్ మాట్లాడుతూ.గ్రామంలో నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలలో తిరుగుతూ దోమలు నివారించడానికి స్ప్రే చేయించి, గ్రామంలో ప్రతి వీధిలో ఇంటింటికి తిరుగుతూ వాటర్ ట్యాంకులు,కుండీలు,కొబ్బరి చిప్పలలో, కొబ్బరి బోండాలు,పాత టైర్లలో నీటి నిల్వ ఉండకుండా, అపరిశుభ్రత ఎక్కడ ఉండకూడదని గ్రామస్తులకు తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్,ఇందల్వాయి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్, డిహెచ్ఇ. ఘన్ పూర్ వెంకటేష్, పీహెచ్ఎంఓ స్వామి సులోచన, ల్యాబ్ టెక్నీషియన్ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, వైద్య సిబ్బంది సావిత్రి, సుజాత, శోభ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,



మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇతర ప్రజాప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున్న బోనాలు ఎత్తుకోగా శివసత్తులు శిగాలుగా పోతారాజుల వీరంగం మధ్య అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ బోనాల పండుగ వేడుకల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఖజానాకు గండి కొట్టే ఫిష్ మార్కెట్లో దళారులకు బయటకు పంపి నిజమైన మత్స్యకారులకు అవకాశం కల్పిస్తాం

**– కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 114వ డివిజన్ లో ఫిష్ మార్కెట్ లో గల అవకతవక పరిశీలన విషయమై కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం పరిశీలనకు వచ్చారు. మార్కెట్ అంతా పరిశీలించి ప్రతి ఒక్కరి నుంచి వివరాలు సేకరించారు. పేరుకి 86 షాపులు ఉన్నా లోపల నడిచేటివి 30 షాపులు మాత్రమేనని, అవి కూడా సంబంధించిన గంగ పుత్రులకు కాకుండా పల్లె కార్లు మత్స్యకారులు కాకుండా ఇతర కమినిటి వారు అసోసియేషన్ లో ఉండటం, ముస్లిం, కమ్మ కాపు వారు ఆ షాపులలో అలాట్మెంట్ పేర్లు ఉండటం గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయం మీద బండి రమేష్ అక్కడ అసోసియేషన్, జీహెచ్ఎంసీ అధికారులును నిలదీశారు. జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆ రెంట్ అమౌంట్ ఏవరికీ వేళ్ళు తున్నారు. ఏఈని అడగడం జరిగిందని అవి వారికి రాకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం జరుగుతుందని, పేపర్లో షాప్ రెంట్ రూ.1500 నుంచి 2000 ఉండగా దానికి బినామీలుగా ఉన్న వారు రూ.15 ల నుంచి 20 వేలు రెంటల్ బాహాటంగా వసూలు చేస్తున్నారని, ఏకంగా టిఆర్ఎస్ నాయకుడు ఫిష్ మార్కెట్ కు సంబంధించిన షాపు మొత్తాన్ని టిఫిన్ సెంటర్ కి రూ.25 వేలకు ఇవ్వడం జరిగిందని, వాటిని ఇవన్నీ బండి రమేష్ దృష్టికి రావడంతో సమ్మ%శీ%దిత అధికారులకు తెలిపారు. వెంటనే ఈ పాత అసోసియేషను రద్దుచేసి బినామీలుగా ఉన్న ఇతర కులాల వారిని తొలగించలని వారు చేప్పారు. గంగ పుత్రులు, ముదిరాజులు, మత్స్యకారులు లేక ఎస్టీ ఎస్టీలు కాని వారందరినీ వెంటనే షాపులను ఖాళీ చేయించాలని అధికారులకి తెలిపారు. అలాగే అర్హులైన గంగపుత్రులు ముదిరాజ్ అందరికి పేద బడుగు బలహీన వర్గానికి ఇక్కడ షాపులలో అవకాశం కల్పిస్తానని వారందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కూకట్ పల్లి అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ ఉపాధ్యక్షులు దిండి అరవిందరెడ్డి, రాజు ముదిరాజ్, మేకల మైకల్, లుంగీ రాజు, రవి, సంజీవ రావు, పొడుగు అప్పారావు, రంగా స్వామి. గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, సంతోష్, కొమ్ము బాబు, బి బ్లాక్ రేష్మ, సంధ్య, డివిజన్ ప్రెసిడెంట్ రజిత, జోజమ్మ. యమున. రాజ్యలక్ష్మి. మాక్దుమ్. శివ చౌదరి. బాబ్జి. బచ్చుమల్లి. వెంకటేశ్వర్ రావు. గిరి. అది బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ కృష్ణారెడ్డి**



పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక హనుమాన్ మందిర్ నుండి కొత్త బస్ స్టాండ్ వరకు స్థానిక ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద మన భారత జాతీయ జెండా రెపరెపలాడాలని తద్వారా మనలో జాతీయ భావం,దేశభక్తి పెంపొందుతుందని అన్నారు. అంతేకాకుండా మన జెండాను గౌరవించుకుంటేనే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళులు అర్పించినట్లని అన్నారు. కులమత భేదాలకు, ఆర్థిక అసమానతలకు అతీతంగా భారతీయులు ప్రతి ఒక్కరు ఘనంగా ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. హర్ ఘర్ తిరంగా వంటి మహెూన్నత కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టి.రవీందర్ రెడ్డి, మేఘనా రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, నరేందర్ ,అఖిల్ ,యోగి, శివ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఐఏఎస్‌లో లంచాల అధికారులు

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రంగారెడ్డి జిల్లా జేసీ - ఇంట్లోనూ తనిఖీలు భారీగా నగదు స్వాధీనం



రంగారెడ్డి (ప్రశ్న న్యూస్) అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపి ప్రజలకు నీతి పాలన అందించవలసిన ఐఏఎస్ అధికారులు కూడా లంచాలకు అలవాటు పడితే వ్యవస్థ ఎంత దరిద్రంగా మారుతుందో.. అయితే తెలంగాణలో చాలామంది ఐఏఎస్ అధికారుల పైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి అయినా వాళ్లకు మారుతున్న ప్రభుత్వాలు మంచి పదవులు ఇచ్చి అందరం ఎక్కిస్తున్నాయి ఎందుకో మరి వాళ్లే అవినీతిపరులైతే వ్యవస్థ ఎలా మారుతుంది అంత పెద్ద చదువు చదివి లంచాలకు ఆశపడి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై మరిన్ని ఏసిపి దాడులు జరగాలని ఆశిద్దాం. ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉన్న భూమిని తొలగించేందుకు లంచం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లాకు చెందిన జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతోపాటు కలెక్టరేట్‌లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ రెడ్డి కూడా అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఓ వ్యక్తికి చెందిన భూమి నిషేధితజాబితాలో ఉంది. దాన్ని నార్మలైజ్ చేసి నిషేధిత జాబితా నుంచి తప్పించేలా ధరణి పోర్టల్‌లో మార్పులకు రిక్వస్ట్ పెట్టుకున్నారు. ఈ పని చేసేందుకు ఆయన డబ్బులు డిమాండ్ చేశారు. లంచం డిమాండ్ చేస్తున్న విషయాన్ని బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. అధికారులు వల పన్ని 8 లక్షలు బాధితుడి నుంచి భూపాల్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు. తన వద్ద పని చేసే సీనియర్ అసిస్టెంట్ ద్వారానే ఈ తతంగం నడిపించారు. ఇలా డబ్బులు చేతులు మారుతుండగానే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇద్దర్నీ అరెస్టు చేశారు. ఈ కేసుతో భూపాల్ రెడ్డి నివాసంలో కూడా అధికారులు తనిఖీలు చేశారు. నాగోల్‌లో ఉన్న ఆయన ఇంటిలో సోదాలు చేసి 16 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు కీలక పత్రాలు కూడా సీజ్ చేశారు. లంచం తీసుకోవడం తప్పని ఏదోలా తప్పించుకుంటామంటే మాత్రం కుదరదని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. రెండు రోజుల నుంచి తీవ్రంగా శ్రమించి ఇద్దర్నీ పట్టుకున్నారని సిబ్బందిని అభినందించారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**పేదవారి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం**

**ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు**



పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) పటాన్ చెరు ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలు,సామాన్యుల ఆకలి కష్టాలు తీర్చాలనే లక్ష్యంతోనే ప్రతి నెల ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి నిత్యావసర సరుకులు అందిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో నెలకు సరిపడా సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చే ఉద్దేశంతో కోవిడ్ సమయంలో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నామని ప్రతి నెల నిరుపేదలకు ఎండిఆర్ ఫౌండేషన్ తరపున నిత్యావసర సరుకులు అందిస్తున్నామని అన్నారు.ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు మాట్లాడుతూ ప్రతినెల ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయం వద్దకు పేద,దిగువ మధ్యతరగతి, భర్త లేని వారు,వృద్ధులు వచ్చి సాయం కోసం అభ్యర్థిస్తూ ఉంటారని అందుకోసం ప్రతి నెల సుమారు 30 వేల నుంచి 50 వేల రూపాయలు ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఎండిఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను లబ్ధిదారులు కొనియాడారు.

# పెర్కిట్ తపాలా శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీములపై అవగాహన సదస్సు





ఆర్మూర్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ గ్రామ అభివృద్ధి కమిటి సంఘ భవనంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మెయిల్ వోవారీస్ దశరథ్ బీపీఎంల ఆధ్వర్యంలో పోస్టల్ స్కీములపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిల్ వోవారీస్ దశరథ్,బీపీఎం లు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లలో మీ కుటుంబంలో ప్రతీ ఒక్కరికి ఉపయోగపడే పోస్టల్ స్కీములు ఉంటాయని,సేవింగ్ బ్యాంక్ అకౌంట్ 10 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు కేవలం 500/- రూపాయలతో ఖాతా ఓపెన్ చేయవచ్చన్నారు. ఏటీఎం,చెక్ బుక్,ఆర్టీజిఎస్, నెఫ్ట్ ఈ పాస్బుక్ సౌకర్యం కలదని,ఉచిత ఎస్ఎంఎస్ సౌకర్యం కూడా ఉందన్నారు. రికరింగ్ డిపాజిట్లు, ఒక చిన్న పొదుపు, పెద్ద రాబడి కి దారి తీస్తుందని,పోస్టాఫీస్ లో ప్రతీ నెల ఆర్డీ లో డబ్బులు జమ చేయండి కేవలం 5 సంవత్సరాలలో పెద్ద మొత్తంలో నగదు పొందండన్నారు. సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు ఉన్నత చదువుల కోసం, పెళ్లి చేయడం కోసం ఎస్ఎస్ఏ అకౌంట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,ఈ పాలసీ పెళ్లీడుకొచ్చిన పిల్లల కోసం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.తపాలా జీవిత బీమా పొదుపుతో పాటు బీమా అందిస్తున్న పోస్టల్ శాఖ దేశంలో అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల కన్నా తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ అందిస్తుందన్నారు. గ్రామీణ తపాలా జీవిత బీమా గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకమని, పొదుపుతో పాటు జీవిత బీమాను అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్న పథకం అన్నారు.ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన కేవలం సంవత్సరానికి 426/- రూపాయలకే 2 లక్షల జీవిత బీమా చేయవచ్చని దీనికి 18-50 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కేవలం సంవత్సరానికి రూ 20/-లకే 2 లక్షల ప్రమాద బీమా చేయవచ్చని దీనికి 18-70 సంవత్సరాల వయసు గలవారు అర్హులన్నారు. గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీ కేవలం 400/- లోపు ప్రీమియంతో 10 లక్షల గ్రూప్ ఆక్సిడెంట్ గాడ్ పాలసీ ఉందని,ప్రమాదం జరిగినప్పుడు ఇన్ పేషెంట్ ఖర్చులకు 60 వేలు, అవుట్ పేషెంట్ ఖర్చులకు 30వేలు ఇవ్వబడుతుందన్నారు.

సంవత్సరానికి 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యానికి కేవలం 2850/- తో ప్రీమియం రోజుకు 8/- రూపాయలు మాత్రమే మీ రోజువారి టీ కంటే తక్కువ ఖర్చుతో గ్రూప్ ఆక్సిడెంట్ గాడ్ పాలసీ చేయవచ్చన్నారు.దీనివల్ల ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినా, శాశ్వత పాక్షిక అంగవైకల్యం పొందిన వారు 50 లక్షలు పొందవచ్చని, అలాగే కిసాన్ వికాస పత్రాలు ,ఇందిరా వికాస పత్రాలలో డబ్బులు దాచుకోవచ్చని ,పెన్షనర్స్ కు లైఫ్ సర్టిఫికెట్స్ పోస్ట్ ఆఫీస్ లోనే ఇస్తారన్నారు. బ్యాంకు మాదిరిగా గ్రామంలో మీ ఇంటి దగ్గర నుండి లావాదేవీలు జరుపుకోవచ్చన్నారు. పోస్టల్ స్కీములు నివ భూప 755/-15 లక్షల ఇన్సూరెన్స్, టాటా ఏఐజి 320/- రూపాయలకు 5 లక్షల ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ 799/- రూపాయలకు 15 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ,ఆదిత్య బిర్లా 749/- రూపాయలకు 15 లక్షల పాలసీ ఇలా మరెన్నో పథకాలు ఉన్నాయని,కుటుంబ సభ్యుల కొరకు మనం ఉన్నప్పుడే పొదుపు చేస్తే,మనము లేనప్పుడు పోస్ట్ ఆఫీస్ లో చేసిన పొదుపు డబ్బులతో వారు లబ్ది పొందేటట్లు ప్రణాళిక చేసుకోవాలని పోస్టల్ స్కీములపై గ్రామస్తులకు అర్థమయ్యే రీతిలో ఉదాహరణలతో అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా జింధం నరహరి వ్యవహరించారు. ఇందులో మెయిల్ వోవారీస్ దశరథ్ ,చంద్ర శేఖర్ ,పెర్కిట్ బీపీఎం శ్రీనివాస్ రెడ్డి, వీడీసి మాజి అధ్యక్షులు, మాజి ఉప సర్పంచ్ పసుపుల రవి, వీడీసి మాజి అధ్యక్షులు శేర్ల గంగాధర్ గౌడ్ ,దేవాంగ సంఘం అధ్యక్షులు తొగర్ల రాజేశ్వర్, మాజి అధ్యక్షులు వేల్పూర్ రాకేష్, బీపీఎంలు వెంకట్ రాములు, ఎర్రటి శ్రీనివాస్ ,రవీంధర్, వెంకటేష్, రాజేష్, ముత్తెన్న, అజ్మీరా వాసు, సంజు ,భరత్, భావన, శ్రీకావ్య, రవళి, శ్వేత, సృజన, లక్ష్మి, ఈడిఎంసీలు రాజేష్, అఫీజ్, బాషీద్, రాము, మృదుల ,శ్రీకావ్య, రుచిత,తేజస్విని,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొంతమందికి ఉపాధి ఉంటుంది అని ఎమ్మెల్యే కలెక్టర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లారు



పోలవరం( ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం ఐటీడీఏకోట రామచంద్రపురం ఐటీడీఏ సాకారం తో స్థానిక గిరిజనులకు ఇచిన్న కుటీర పరిశ్రమను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుసందర్శించారుఆర్గానిక్ గిరిజన సహజ సిద్ధంగా పండించిన జొన్నలురాగులతో తయారు చేసిన మల్టీగ్రేయన్ బిస్కెట్స్ పరిశీలించారు..అనంతరం వారికి ప్రొచాహాకంగాగవర్నమెంట్ ఇస్తున్న చిక్కికి బదులు ఇవి ఇస్తే మంచి ఆరోగ్యం తోపాటు ఈ పరిశ్రమ ద్వారా ఇంకా కొంతమందికి ఉపాధి ఉంటుంది అని తలచిఈ విషయం పై కలెక్టర్.దృష్టికి తీసుకునివెల్తన్నన్నారుఅలాగే వర్షం వస్తే పడుతున్న ఇబ్బంది గుర్తించివాటిని సరి చెయ్యాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు ఈ సందర్శన లో ఐ టి డి ఏ డి వై డి ఈ ఓ కే నీలయ్య మేనేజర్ ఏలూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ మండల ప్రెసిడెంట్ బుచ్చి రాజు రాజు ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు విస్తరణకు అనుమతించండి

**- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**- కరోనా కాలంలో నిలిచిన ఐదు రైలు సర్వీసులను పునరుద్ధరించండి**



ఖమ్మం బ్యూరో (ప్రశ్న న్యూస్) ఉభయ జిల్లాలకు సంబంధించి పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో ఆయనతో భేటీ అయ్యారు. పలు గ్రామాలను అనుసంధానించే రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో.. చాలా ఇరుకుగా ఉందని, దీని విస్తరణ అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉందని ప్రస్తావించారు. రైల్వేకి సంబంధించిన స్థలాన్ని రోడ్డు విస్తరణకు కేటాయించాలని, ఇందుకోసం కేంద్ర రైల్వే మంత్రిని సంప్రదించి వివరిస్తానని తెలిపారు. ఇంకా..కోవిడ్ ఆపత్కాలంలో నిలిచిపోయిన, ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఆ సర్వీసులను పునరుద్ధరించాలని ఎంపీ కోరారు. మణుగూరు - ఖాజీపేట (వయా భద్రాచలం రోడ్), డోర్నకల్ - భద్రాచలం రోడ్, బెల్గాం - భద్రాచలం రోడ్, ఖాజీపేట - విజయవాడ, విజయవాడ - పెద్దపల్లి రైలు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని జీఎంను కోరారు. సికింద్రాబాద్ నుంచి భద్రాచలం రోడ్ రైలును మణుగూరు వరకు పొడిగించాలని జీఎంను కోరారు. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీప శ్రీనివాసనగర్ వద్ద అదనపు ట్రాక్ విస్తరణ పనులతో డ్రెయినేజీ వ్యవస్థ దెబ్బతిందని, ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని ఎంపీ రఘురాంరెడ్డి తెలిపారు. కొత్త రైల్వే లైన్ల కోసం ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం స్పందిస్తూ.. తప్పకుండా ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీకి హామీ ఇచ్చారు.

# విజయోత్సవ ర్యాలీకి తరలివెళ్లిన మాదిగ జర్నలిస్టులు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుండి మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా సికింద్రాబాద్ నుండి బషీర్‌బాగ్ వరకు జరిగిన మాదిగ విజయోత్సవ ర్యాలీకి ఎంజెఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పండి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంజెఎఫ్ జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, డప్పు రామస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నా మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ నాటి పాలకులను ఒప్పించి ఎమ్మార్పీఎస్ సమాజంలో సామజికంగా, ఆర్థికంగా వెనకబడిన ప్రజలకు రిజర్వేషన్‌లు అనే ప్రత్యేక హక్కులు సాధిస్తే అభినవ అంబేద్కర్ అయిన మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు జనాభా దామాష ప్రకారం అన్ని కులాలకు అందనున్నాయన్నారు. ఒకనాడు కులం పేరు చెప్పుకోవడానికి ఆత్మ న్యూనత భావంతో ఉన్న అణగారిన కులాల్లో ఆత్మగౌరవం నింపిన నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తొండ వెంకట్, సురికొంటి శ్రావణ్, పండి నరేష్, దీపు, ముత్యపాగ శ్రీశైలం, అనిల్, ఎమ్మార్పీఎస్ నేతలు బూరు రవి, ఎ. ఎస్తేర్ రాణి, యాకుబ్, జలగం చంద్రయ్య, ఇంద్రాల లక్ష్మీ, జిన్నపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ అఫ్జల్‌కు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ పురస్కారం






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి సేవా పురస్కారం అందిస్తున్న ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంకు చెందిన అఫ్జల్ పఠాన్ జర్నలిస్ట్ కం ఎడిటర్ గా తన రాతల ద్వారా ఎన్నో అక్రమాలను, అవినీతిని వెలికి తీయడమే కాక సినీ రంగ కళాకారుల గురించి అందించిన వార్త కథనాలను పరిగణలోకి తీసుకుని ఆయనకు ఈ పురస్కారం అందిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఎలివేట్స్ కల్చరల్ ఎలైట్ లో నిర్వహించిన సినీనటి శ్రీదేవి 61వ జయంతి వేడుకల కార్యక్రమంలో అఫ్జల్ పఠాన్ కు ఫౌండేషన్ అధ్యక్షురాలు నాగరాజు ఇందిరా, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, సినీ నటుడు చింతకుంట రామ్ మాణిక్ రావు, సంగీత దర్శకురాలు కవయిత్రి సంధ్యా వర్షిణి చేతుల మీదుగా శాలువాతో సన్మానించి, జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

## హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం(ప్రశ్న న్యూస్ ) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన స్వాతంత్ర వార్షికోత్సవాన్ని సమీపిస్తున్న వేళ ప్రతి నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్ నర్రా రాము రాజా అలం ఈశ్వర్, బేతంపూడి భరత్ మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడలకు ఎన్నికైన క్రీడాకారునికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం(ప్రశ్న న్యూస్) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య అనే గిరిజన బిడ్డ అంతర్జాతీయ క్రీడలకు గిరిజన క్రీడాకారుని తైక్వాండో క్రీడాలో నేపాల్ దేశంతో పోటి పడుట కోరకు ఆర్థిక సహాయం కోసం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిసి తన సమస్యలను తెలియజేశారు.వారి సమస్యను విన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి భూసేకరణ భూములలో పంటలు పండించవద్దు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - భూ సేకరణ చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలి ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందజేత**





మంథని ( ప్రశ్న న్యూస్) వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి భూసేకరణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులు నెల రోజులలో ప్రారంభమవుతాయని, ఈ ప్రాజెక్టు కింద నిర్వహించిన భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులు భూములలో వానాకాలం పంటలు సాగు చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమాన్ నాయక్, కార్యాలయంలో జాతీయ రహదారి భూ సేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి మంథని, ముత్తారం, రామగిరి పరిధిలోని 16 గ్రామాలలో దాదాపు 1400 మంది రైతులకు చెందిన 500 ఎకరాల భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి వరకు 300 మంది రైతులకు 5 కోట్ల పరిహార సొమ్ము చెల్లింపు చేశామని అన్నారు. రైతులకు భూసేకరణ పరిహార సొమ్ము చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు.

ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందుతుందని, దాదాపు ఎకరానికి 20 లక్షల వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఆర్బిట్రేషన్ కు రైతులు ముందుకు వచ్చే విధంగా తహసీల్దార్లు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా సేకరించాల్సిన భూమి పై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణ కింద కోల్పోతున్న 500 ఎకరాలలో ప్రస్తుత వానాకాలం పంట సాగు చేయడానికి వీలు లేదని, ఈ భూములలో ఎటువంటి పంటలు వేయవద్దని, నెల రోజుల వ్యవధిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఈ భూములలో పంట వేస్తే ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం జరగదని, ఈ అంశాన్ని రైతుల కు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం మంథనిలోని 50 పడకల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరిగే ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్, తాసిల్దార్ రాజయ్య మండలాల తహసిల్దార్లు, ఆసుపత్రి తనిఖీలు గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి.

**అడిషనల్ కలెక్టర్ జీ.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**





మంథని ( ప్రశ్న న్యూస్) మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మొగల్ పహాడ్ గ్రామంలోని భూ సమస్యలు, సర్వే సమస్యల గురించి గ్రామస్థులతో చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ సమావేశంలో అంతర్గాం మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో మంగళవారం 'రోడ్డు సేఫ్టీ కమిటీ ' అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని , రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.హెల్మెట్ పై ప్రజల్లో మరింత అవగహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్ లు,సూచికలు, సైన్ బోర్డ్ లు,రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చేసి , రోడ్డు గుంతలను పూడ్చి వేయాలన్నారు.స్పీడ్ బ్రేక్ లు ఏర్పాటు చేసి, మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,రోడ్డు మరమ్మత్తులలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక పౌరుడు తెలుసుకోవాలని, రోడ్డు భద్రత పై బాధ్యత కల్గి ఉండాలన్నారు.దేశం లో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందన్నారు.ప్రతి 3 నిం: లకు రోడ్డు ప్రమాదాల వల్ల ఒకరు చనిపోతున్నారని తెలిపారు.కొద్ది పాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలని అన్నారు.ఎక్కువ శాతం అధిక వేగం తో రోడ్డు పై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు పై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రతగా వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డు నిబంధనలను,సూచనలను పాటిస్తూ వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు గల చర్యలను అదికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ,పోలీసు,ఎక్సయిజ్,జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని లోని గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ గాంధీ, షీ టీం సిబ్బంది స్నేహలత ,సురేష్ మంథని పోలీసు సిబ్బంది విద్యార్థులు కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అలీ తలబ్ సుందరీకరణ పనులు పునర్ ప్రారంభించాలి

**- చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలి**

**- మురుగునీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గల అలీ తలాబ్ ను మంగళవారం ఎంసీపీఐ పార్టీ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్ తో కలిసి పార్టీ నాయకులు కార్యకర్తలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ నాయకులు పల్లె మురళి మాట్లాడుతూ చెరువు చుట్టూ డ్రైనేజ్ వెళ్లడానికి పైపులు వేసినప్పటికీ అసంపూర్ణంగా మధ్యలో పని ఆపేయడం వలన మురుగునీరు చెరువులోకి వెళ్తున్నాయని,చెరువు మొత్తం గుర్రపు డెక్కతో నిండిపోవడం వలన విపరీతమైన దోమలతో స్థానిక బస్తీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అసంపూర్ణంగా వదిలేసిన పనులను వెనువెంటనే ప్రారంభించి మురుగునీరు చెరువులోకి రాకుండా బయటికి పంపే విధంగా చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు ఇక్రన్ షేక్ మాట్లాడుతూ మురుగునీరు చెరువులో చేరడం వలన దోమలు పెరిగిపోయి స్థానిక బస్తీ వాసులు అస్వస్థకు ఆసుపత్రుల పాలవుతున్నారని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించడానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ మహిళా నాయకులు అంగడి పుష్ప విమల, వెంకటేష్ స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు సుభిక్షంగా పండి అందరు చల్లగా ఉండాలని పాలట హేమలత అశోక్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 32 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాలట హేమలత అశోక్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్, రామకృష్ణ గౌడ్, నాగభూషణం, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,శివకుమార్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, పాప గౌడ్, శ్రీధర్ గౌడ్, యాదగౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్ ,సుధాకర్ గౌడ్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని దేశ్య తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ మాజీ ఉపసర్పంచ్ వినోద్ కుమారుని వరుణ్ 8వ జన్మదినోత్సవం పురస్కరించుకుని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ నా కుమారుని జన్మదిన సందర్భంగా విద్యార్థులందరికీ ప్లేట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రతి జన్మదిన సందర్భంగా ఏదో విధంగా విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా విద్యార్థులకు అందిస్తామని మాజీ ఉపసర్పంచ్ వినోద్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తండా ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి
# మా వంతు కృషి చేస్తాం

**-జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్ మంజుల రఘునాథ్ రెడ్డి**
**కొండాపూర్,మాదాపూర్ చందానగర్, కార్పొరేటర్లు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కొండాపూర్, మాదాపూర్, చందానగర్ కార్పొరేటర్లు, హమిద్ పటేల్ జగదీశ్వర్ గౌడ్ మంజులా రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మియాపూర్ లోని అశోక్ గ్రాండ్ హోటల్ లో శేరిలింగంపల్లి టియుడబ్ల్యుజె-ఐజేయు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



పాల్గొని ప్రసంగించారు. శేరిలింగంపల్లి ప్రాంతాలలో అనేక సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న పాత్రికేయ వృత్తిలో ఉంటూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా జర్నలిస్టు సొంత ఇంటి కల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా చందానగర్ లో కేటాయించిన స్థలాన్ని ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని వారు ఈ సమావేశం లో హామీ ఇచ్చారు. అనంతరం శేరిలింగంపల్లి వర్కింగ్ జర్నలిస్ట్ సంగం నూతన కమిటీ సభ్యులందరికీ వారు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మీయ సత్కారాన్ని స్వీకరించిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్లు కు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే- ఐజేయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు ఎండి సలీం,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు తిరుపతి రెడ్డి, మాధవ రెడ్డి, శ్యామ్ ,ప్రణయ్ ముదిరాజ్, దూపం ప్రసాద్,ఎండి యాసిన్, సాద నరేష్, మహేందర్, కుమార్, మణికంఠ, నాగరత్నం, వరుణ్ ప్రవీణ్, నర్సింహులు, శంకర్, శరీఫోద్దీన్, సతీష్ వెంకటేష్ గౌడ్ లక్ష్మణ్ సతీష్, శంకర్, నరసింహ్మా, షకీల్, విజయ్, శశి, భూమేశ్ ,షఫీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బంద్

**జగిత్యాల** బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. బంద్ కు సంఘీభావంగా వర్తక వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటించారు. జగిత్యాలలో బంద్ ను హిందు సంఘాల ప్రతినిధులు పర్యవేక్షించారు.

# గంజాయి ద్వంసం

**నల్లగొండ** నార్కట్ పల్లి మండలం, గుమ్మలబావి ఫైరింగ్ రేంజ్ లో పలు కేసులో పట్టుబడిన గంజాయిని డ్రగ్ డిస్ట్రిక్షన్ కమిటీ సమక్షంలో నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ దగ్ధం చేసారు. వివిధ పీఎస్ లలో 43 కేసులలో పట్టుకున్న 565కేజీల గంజాయిని కోర్టు అనుమతితో నిర్వీర్యం చేసారు. వీటి విలువ సుమారు 1కోటి 41 లక్షల 25 వేల రూపాయలు. నిర్వీర్యం చేసిన గంజాయి లో నాగార్జున సాగర్ విజయపూరి పోలీస్ స్టేషన్ కి సంభవించిన 336కేజీల ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. .

## ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా
# ఏసీబీ తనిఖీలు

**మెదక్** ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏసీబీ గురుకులాలు, హాస్టళ్లలో సోదాలు నిర్వహించింది. మెస్, స్టూడెంట్స్ రిజిస్టర్ లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ, రికార్డులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించింది. పలు హాస్టల్ స్టూడెంట్స్ రిజిస్టర్ లలో ఎక్కువమంది విద్యార్థులు ఉన్నట్టు వార్డెన్లు నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎక్కువ మంది ఉన్నట్టు చూపి అధిక మెస్ బిల్లులు తీసుకుంటున్నట్టు చేస్తున్నట్టు ఏసీబీ నిర్ధారించింది. కొంతమంది హాస్టల్ సిబ్బందిని అదుపులోకి తిసుకుని విచారిస్తున్నారు.

## మెగాస్టార్ జన్మదిన వారోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్

**పరవాడ :** లంకెలపాలెం చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22వ తారీకు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ముందుగా వారం రోజులు పాటు నిర్వహిస్తున్న మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వారోత్సవాల పోస్టర్ ను మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘం నాయకుడు మడక రమేష్ నాయుడు మాట్లాడుతూ చిరంజీవి జన్మదిన సందర్భంగా వారం రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 16వ తారీకు నుండి 22వ తారీకు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు జన్మదిన సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా లంకెలపాలెం జంక్షన్లో వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి శ్రీనివాసరావు, కె. వాసుదేవరావు, బంతి కోరు గోవిందరాజు, రాఘవాపురపు శ్రీనివాస్ కుమార్, ముమ్మని శ్రీనివాసరావు, బంతి కోరు పెంటారావు, గొల్లవిల్లి నానాజీ, బొండా అచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు

ఆంధ్ర ప్రదేశ్ లో బాలింతలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని మళ్లీప్రారంభించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో ఫీడర్ అంబులెన్సులు, సాధారణ అంబులెన్సుల మధ్య అనుసంధానం పెంచాలన్నారు. డోలీతో గర్భిణులు, బాలింతలను మోసుకొస్తున్న దృశ్యాలు కనిపించ కూడదని స్పష్టం చేశారు. కాగా బేబీ కిట్లో చిన్న పరుపు, శానిటైజర్, సోప్, పౌడర్, దోమతెర, న్యాప్కిన్ లు ఉంటాయి.

# కమిషనరేట్ పరిధిలో వాహనాల తనిఖీలు

**- జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి, అనురాధ**

**సిద్దిపేట** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని 62 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి, అనురాధ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల 62 కేసులు నమోదు చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఇన్స్పెక్టర్లు



లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా అధికారులపై ప్రివిలేజ్ నోటీసులిస్తాను

**- ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్** జీహెచ్ఎంసీ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిషనర్ ఎవి రంగనాథ్ పై దానం నాగేందర్ సంచలమైన వ్యాఖ్యలు చేసారు. ఆయనకు కొత్తగా వచ్చిన పదవీ ఇష్టం లేనట్లు ఉంది. అందుకే నాపై కేసు పెట్టాడు. అధికారులు వస్తుంటారు పోతుంటారు , కానీ నేను లోకల్. నందగిరి హిల్స్ హుడా లే ఔట్ లో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని నేను అక్కడకి వెళ్ళాను. జరిగిన విషయాన్ని ఐపీఎస్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్ళాను.

నందగిరి హిల్స్ హుడా లే ఔట్ లో హైదరాబాద్ నగరం కాస్మోపాలిటన్ సిటీ కాబట్టి , అన్నివర్గాల ప్రజలకు సౌకర్యాలు , సమస్యలు నెరవేర్చడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని అన్నారు. నందగిరి హిల్స్ హుడా లే ఔట్ ఘటనపై అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తాను. అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ముఖ్యమంత్రి కి కూడా ఫిర్యాదు చేస్తాను. ప్రజాప్రతినిధిగా నా నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉంది... నన్ను అడ్డుకొని అధికారం ఏ అధికారికి లేదు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎదురించినందుకు నాపై కేసులు పెట్టారు. ఇప్పుడు పెట్టిన కేసులు నాకు కొత్తేమి కాదు... ఇంకా ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన ఉంటాను. పేద ప్రజల కోసం ఎన్ని కేసులైన బరిస్తా. నన్ను 6 సార్లు గెలిపించింది అధికారులు కాదు... ప్రజలని అన్నారు.

## 15 సాయంత్రం నుంచి
# అన్నా క్యాంటీన్లు

**విజయవాడ :** ఏపీలో గత ఐదేళ్ల క్రితం మూతబడ్డ అన్నా క్యాంటీన్లను కొత్త ప్రభుత్వం తిరిగి తెరిపించేలా పని చేస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15 సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటిన్లను ప్రారంభించాలని గతంలోనే ప్రాథమికంగా నిర్ణయించారు. తాజాగా అదే రోజును ఖరారు చేశారు. పైగా అన్నా క్యాంటిన్ల ప్రారంభానికి టైం కూడా ఫిక్స్ చేశారు. ఆగస్టు 15న సాయంత్రం 6.30 నిమిషాలకి అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లుగా మంత్రి పి. నారాయణ తెలిపారు. తొలుత మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను తెరిచి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

అలా ఆగస్టు 15న సాయంత్ర 6.30 గంటలకు కృష్ణా జిల్లా ఉయ్యూరులో ఏర్పాటు చేయబోతున్న అన్నా క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని నారాయణ స్పష్టం చేశారు. ఆ మరుసటి రోజు నుంచి మిగిలిన 99 క్యాంటీన్లను ఎక్కడికక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు.

# విశాఖ ఎమ్మెల్సీ పోటీకి కూటమి దూరం

**విశాఖపట్టణం :** విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ విజయం ఖాయమైంది. కూటమి పార్టీలు పోటీ చేయకూడదని నిర్ణయించడంతో వైసీపీ అభ్యర్థి బొత్స ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. నిన్నటి వరకు పలు రకాలుగా కసరత్తులు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు, చివరికి పోటీ చేయకూడదని నిర్ణయానికి వచ్చేశారు. నామినేషన్ చివరి రోజున ఈ పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకోవడంతో బొత్స గెలుపు ఖరారైంది. బొత్సాతోపాటు ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. షేక్ షఫీ అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్ ఉప సంహరించుకుంటే బొత్స గెలుపు ఏకగ్రీవం అయినట్టే... అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత ఇది వైసీపీకి దక్కిన ఊరటగా చెప్పవచ్చు. విశాఖ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆచితూచి వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా నాయకులందరితో సంప్రదించి బొత్స పేరును ఖరారు చేశారు. కానీ కూటమి మాత్రం మొదటి నుంచీ పోటీ చేయాలా వద్దా అనే విషయంపై తర్జన భర్జనలు పడింది. దీనిపై సీఎం చంద్రబాబు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల బాధ్యతలను అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌కు అప్పగించారు. మొదటగా టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జి, పీలా గోవింద్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి.పారిశ్రామికవేత్త బైరా దిలీప్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఆయన గత ఎన్నికల్లో టీడీపీ నుంచి అనకాపల్లి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించారు. కానీ పొత్తులో భాగంగా బీజేపీ సీటు కేటాయించడంతో సీఎం రమేశ్ విజయం కోసం పనిచేశారు. అవకాశం ఇస్తే ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి కూడా ఆసక్తి చూపించారు. విశాఖ జిల్లా నాయకులు సైతం దిలీప్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. దిలీప్‌కు చిరంజీవి ఫ్యామిలీతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో దాదాపు ఆయన అభ్యర్థి అవుతారని అంతా భావించారు. బలాబలాలు చూసుకున్న తర్వాత వైసీపీ తరఫున మెజార్టీ ప్రజాప్రతినిధులు గెలిచి ఉన్నందున గెలిచినా లేనిపోని ఆరోపణలు వస్తాయన్న ఆలోచనతో పోటీ చేయకూడదని నిర్ణయించారు. నామినేషన్‌కు కొన్ని గంటల ముందు ఈ విషయాన్ని తెలియజేశారు. విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కలిపి మొత్తం 838 ఓట్లున్నాయి. వాటిలో 636 మంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు 36 మంది, కార్పొరేటర్లు 97 మంది, కౌన్సిలర్లు 53 మంది, మరో 16 మంది ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. వైసీపీ నుంచి ఎక్స్ ఆఫీషియో కింద ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో టీడీపీకి 200కుపైగా ఓట్లున్నాయి. వైసీపీకి 543కుపైగా ఓట్లు ఉన్నట్లు ఆయా పార్టీలు లెక్కలేసుకున్నాయి. బలం లేకుండా పోటీ చేసి ఓటమి పాలైతే అనవసరంగా వైసీపీకి మైలేజ్ ఇచ్చినట్టవుతుందని కొందరు వారించారు. కొంతమంది మాత్రం పోటీ చేస్తే గెలవొచ్చని చంద్రబాబుకి సలహా ఇచ్చారు.కూటమి నుంచి పోటీ ఉంటుందని మొదటి నుంచి వస్తున్న పీలర్లతో వైసీపీ జాగ్రత్త పడింది.

అందుకు అనుగుణంగా పనులు మొదలుపెట్టింది వైసీపీ. వైఎస్ జగన్ పలుమార్లు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులతో ఇవాళ కూడా సమావేశం కానున్నారు. అసలే ఇటీవలే జరిగిన గ్రేటర్ విశాఖ స్థాయీ సంఘం ఎన్నికల్లో పరాజయం తర్వాత వైసీపీ అలెర్ట్ అయ్యింది. ఇప్పటికే కొంతమందిని క్యాంపులకు తరలించి ముందు జాగ్రత్తలు తీసుకుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న చంద్రబాబు, పోటీ చేయకపోవడమే బెటరనే నిర్ణయానికి వచ్చేసినట్టు తెలుస్తోంది. బలం లేకుండా పోటీ చేసినప్పుడు ఫలితం ఎలా వచ్చినా నష్టమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# నా కోడుకు జోలికి రావద్దు

**విజయవాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు తనపై కక్ష పెట్టుకున్నారని అందుకే తన కుమారుడు రాజీవ్‌ను అరెస్టు చేయించారని ఆరోపించారు మాజీ మంత్రి జోగి రమేష్. చంద్రబాబు ఇంటిపైకి ఆ రోజు దాడికి వెళ్లాలన్న కక్షతోనే ఇదంతా చేస్తున్నారని అన్నారు. అసలు ఆరోజు తాను దాడి చేయడానికి వెళ్లలేదని కేవలం చంద్రబాబును కలిసేందుకు మాత్రమే వెళ్లాలని చెప్పుకొచ్చారు. జగన్ మోహన్‌రెడ్డిపై అయ్యన్నపాత్రుడు చేసిన కామెంట్స్ తెలియజేసేందుకు మాత్రమే అక్కడికి వెళ్లినట్టు వివరించారు. చంద్రబాబును కలిసి నిరసన తెలియజేసి వ్యవస్థను సరిచేయాలనే చెప్పడానికే అలా చేశానని చెప్పారు

.అప్పుడు జరిగిన విషయాన్ని చంద్రబాబు, లోకేష్ మనసులో పెట్టుకొని తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు జోగి రమేష్. ఇప్పటి వరకు ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు తాను చేయలేదని... మంచి చేస్తే మంచి చేశారని చెబుతామని అనుకున్నట్టు వివరించారు. అయితే ఇంత వరకు అలాంటి మంచి పని చేసినట్టు కనిపించలేదన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ కక్ష సాధింపులతోనే ప్రభుత్వానికి టైం సరిపోతుందని అన్నారు జోగి రమేష్. కోపం ఉంటే తనపై తీర్చుకోవాలని సూచించారు. అంతేకాని ఏమీ తెలియని తన కుమారుడిని అరెస్టు చేయడం ఏంటని నిలదీశారు. పత్రికల్లో వచ్చిన వార్తను ఆధారంగా చేసుకొని ఇలా కేసులు పెట్టి వేధించడం ఏంటని అన్నారు. అగ్రిగోల్డ్ భూములు అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని అన్నారు జోగి రమేష్. అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు ఎవరైనా కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. అందులో కేవలం 2వేల ఎకరాల కోసం కక్కుర్తి పడతామా అని ప్రశ్నించారు. తాము కొన్న భూములు కూడా చట్ట ప్రకారమే కొనుగోలు చేశామన్నారు. పత్రికల్లో ప్రకటనలు ఇచ్చిన తర్వాత క్రయవిక్రయ జరిపామని తెలిపారు. చట్ట ప్రకారం చేసిన క్రయవిక్రయాలపై కూడా ఇలాంటి కేసులు పెట్టి అమాయకులను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు జోగి రమేష్. అధికారంలో ఉన్న వాళ్లు ఇలాంటి చర్యలకు దిగితే మంచిది కాదన్నారు. ఇప్పుడు చంద్రబాబు అధికారంలో ఉండొచ్చని తర్వాత వేరే వాళ్లు రావచ్చన్నారు. చంద్రబాబుకి కూడా ఓ కొడుకు ఉన్నడని మర్చిపోవద్దని జోగి రమేష్ హెచ్చరించారు. మీ ఇంటి నుంచి మా ఇంటికి ఎంత దూరమో మా ఇంటి నుంచి మీ ఇంటికి అంతే దూరమని వార్నింగ్ ఇచ్చారు. అన్నింటినీ మర్చిపోయి సూపర్ 6 పథకాలు ఎలా అమలు చేయాలో ఆలోచించాలని సూచించారు. వాటిని

## హైకోర్టుకు చేరిన 'స్థానికత' వివాదం

**హైదరాబాద్ :** తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకాగా.. నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు.హైకోర్టుకు చేరిన మెడికల్ సీట్ల 'స్థానిక' వివాదం.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్-3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది.ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 49,143 మంది ర్యాంకులను ప్రకటించింది.

# లంచం తీసుకుంటూ దొరికిన జేసీ

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉన్న భూమిని తొలగించేందుకు లంచం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లాకు చెందిన జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతోపాటు కలెక్టరేట్‌లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ రెడ్డి కూడా అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఓ వ్యక్తికి చెందిన భూమి నిషేధితజాబితాలో ఉంది. దాన్ని నార్మలైజ్ చేసి నిషేధిత జాబితా నుంచి తప్పించేలా ధరణి పోర్టల్‌లో మార్పులకు రిక్వస్ట్ పెట్టుకున్నారు. ఈ పని చేసేందుకు ఆయన డబ్బులు డిమాండ్ చేశారు. లంచం డిమాండ్ చేస్తున్న విషయాన్ని బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. అధికారులు వల పన్ని 8 లక్షలు బాధితుడి నుంచి భూపాల్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు. తన వద్ద పని చేసే సీనియర్ అసిస్టెంట్ ద్వారానే ఈ తతంగం నడిపించారు. ఇలా డబ్బులు చేతులు మారుతుండగానే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇద్దర్నీ అరెస్టు చేశారు. ఈ కేసుతో భూపాల్ రెడ్డి నివాసంలో కూడా అధికారులు తనిఖీలు చేశారు. నాగోల్‌లో ఉన్న ఆయన ఇంటిలో సోదాలు చేసి 16 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు కీలక పత్రాలు కూడా సీజ్ చేశారు. లంచం తీసుకోవడం తప్పని ఏదోలా తప్పించుకుంటామంటే మాత్రం కుదరదని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. రెండు రోజుల నుంచి తీవ్రంగా శ్రమించి ఇద్దర్నీ పట్టుకున్నారని సిబ్బందిని అభినందించారు. జక్కిడి ముత్యంరెడ్డి అనే రైతు ధరణి వెబ్‌సైట్‌లో ప్రొహిబిటెడ్ భూముల జాబితా నుంచి 14 గుంటల భూమిని తొలగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ పని పూర్తి చేసేందుకు రూ. 8 లక్షలు ఇవ్వాల్సిందిగా జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి డిమాడ్ చేశాడు. ఈ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డికి పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ ప్రాంతంలో ఇవ్వాలని సూచించాడు. దీంతో బాధితుడి కారులో డబ్బులు తీసుకుంటుండగా మదన్ మోహన్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జాయింట్ కలెక్టర్ సూచనల మేరకే తాను ఈ డబ్బులు తీసుకుంటున్నట్లు ఏసీబీకి సీనియర్ అసిస్టెంట్ చెప్పారు.

అయితే ఇదంతా జరుగుతున్న సమయంలోనే ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్‌కు సీనియర్ అసిస్టెంట్ ఫోన్ చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు భూపాల్ రెడ్డితోపాటు, సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్‌ను అరెస్ట్ చేశారు.

# కేసీఆర్‌కు చెక్.?

## కాంగ్రెస్ లో చేరనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.?

ఇప్పటికే కాంగ్రెస్ కు దగ్గరగా ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంతనాలు జరుపుతున్నారని, రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ లో అడుగు పెట్టగానే వరుసగా ఎమ్మెల్యేల చేరికలు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయని చెబుతున్నారు. గతంలో రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసిన నాయకులు పార్టీ మారబోతున్నారని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పార్టీ మారే నాయకులతో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు.

## రేవంత్ హైదరాబాద్ రాగానే ప్లాన్ అమలు

ఇందులో ఒక మాజీ మంత్రి కూడా ఉన్నట్టుగా ప్రచారం జరుగుతున్న వేళ చివరి నిమిషం వరకు సస్పెన్షన్ కొనసాగించే అవకాశం ఉన్నట్టు సమాచారం. సీఎం రేవంత్ హైదరాబాద్ రాగానే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిని అభినందిస్తూ వరుసగా హడావిడి చేయాలని ప్లాన్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఇదే సమయంలో రేవంత్ ప్లాన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇవ్వాలని కూడా నిర్ణయించినట్టు తెలుస్తుంది.

## కేసీఆర్‌కు చెక్ పెట్టనున్న రేవంత్

గ్రేటర్ హైదరాబాద్ నుండి ముగ్గురు ఎమ్మెల్యేలను రోజుకు ఒక్కొక్కరు చొప్పున పార్టీలో చేర్చుకోబోతున్నట్టు ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో చర్చ జరుగుతుంది. తమపై మాటల దాటిన పెంచిన బీఆర్ఎస్ నేతలకు, అధినేత కేసీఆర్ కు చెక్ పెట్టే బిగ్ ప్లాన్ లో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరి ఇది ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందో వేచి చూడాలి.

# ప్రతి పిల్లోడు బడిలోనే ఉండాలి

నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించాలి. మారుతున్న కాలానికి అగుణంగా, భవిష్యత్ అవసరాలను దష్టిలో పెట్టుకుని సిలబస్‌లో మార్పులు చేయాలి. ఇందుకోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి” అని సిఎం సూచించారు.

## అవసరాన్ని బట్టి బోధన

“విద్యార్థులకు బోధించే చదువు వారికి జీవితంలో ఉపయోగపడేలా ఉండాలి. వచ్చే 10 -20 ఏళ్లకు ఏమి అవసరమూ గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలి. విద్య ప్రతి ఒక్కరి హక్కు బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదు. ఈ విషయంలో కఠినంగా ఉండాలి. ప్రైవేటు విద్యా సంస్థలతో ప్రభుత్వ స్కూళ్లు పోటీ పడాలి. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. విద్యార్థుల 100 శాతం ఎన్రోల్మెంట్ జరగాలి. గ్రాడ్యుయేషన్ వరకు మానిటరింగ్ జరగాలి” అని ఆదేశించారు.

## అపార్ ద్వారా ఐడీ

“కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ ద్వారా ప్రతి విద్యార్థికి ఐడీ ఇవ్వాలి. ప్రైవేటు స్కూళ్లలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాల్లో కూడా పేరెంట్ టీచర్ మీటింగ్‌లు పటిష్టంగా నిర్వహించాలి” అని సూచించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో వలస కార్మికుల పిల్లలు స్కూళ్లకు దూరం అవుతున్నారని అధికారులు వెల్లడించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. వారందరినీ కూడా రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పించి విద్యను అందించాలని సూచించారు.

## మైదానాలను సద్వినియోగం చేసుకోవాలి

“ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పెద్ద పెద్ద క్రీడా మైదానాలను సద్వినయోగం చేసుకుని పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాలి. విద్యార్థులకు సంబంధించి ఎడ్యుకేషన్ రిపోర్ట్స్ తో పాటు స్పోర్ట్స్ రిపోర్ట్స్ కార్డ్స్ కూడా ఇవ్వాలి. జీవో నెంబర్ 117పై అధ్యయనం చేయండి. ఈ విషయంలో విద్యా రంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నివేదిక ఇవ్వాలి” అని చెప్పారు.

## తెలుగుకు ప్రాధాన్యం

“స్కూళ్లలో ఇంగ్లీష్‌తో పాటు మాతృభాష తెలుగుకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చి ప్రోత్సహించింది గత తెలుగుదేశం ప్రభుత్వమే. కానీ 2019-2024 మధ్య ఉన్న వైసీపీ ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. పెద్ద సంఖ్యలో డ్రాపౌట్స్ పెరిగాయి. ఆ డ్రాప్ అవుట్స్‌ను నియంత్రించాలి. ఆఖరికి పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేదు. ఆ జీతాలను వెంటనే అందించాలి” అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వారికి అవకాశం ఇవ్వాలి

“ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ కూడా ఇవ్వాలని సిఎం అన్నారు. త్వరలో జన్మభూమి 2.0 కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ఆయా గ్రామాల్లో ఎవరైనా పాఠశాలలు అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలి. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లిన వారు తమ పాఠశాల అభివృద్ధికి ఆసక్తి చూపుతారు. అలాంటి వారికి అవకాశం ఇవ్వాలి” అని వెల్లడించారు.

## టీచర్లకు శిక్షణ

“మధ్యాహ్న భోజనం అమలులో లోపాలకు తావులేదు. పిల్లలకు పెట్టే ఆహారంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్ల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. దీని కోసం ఐవీఆర్ఎస్ విధానాన్ని అవలంభించాలి. ఉపాధ్యాయులకు శిక్షణ అందించే డైట్ కాలేజీల్లో ఉన్న పెండింగ్ పోస్టులు భర్తీ చెయ్యాలి. టీచర్స్ కు కూడా నిరంతరం లీడర్ షిప్ ట్రైనింగ్ అందించాలి. పాఠశాలల్లో జరిగే అంతర్గత పరీక్షల నిర్వహణ నిర్దేశిత ప్రమాణాలతో ఉండేలా చర్యలు తీసుకోవాలి” అని సూచించారు.

# హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాల ద్వారా యువతలో దేశ భక్తి భావన పెంపొందుతుంది

- మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య
- మన దేశంలో యువత దేశ భక్తి భావన పెంపొందించుకోవాలి
- ఎస్పి సుబ్బరాయుడు




**తిరుపతి** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నుండి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం వరకు టూరిజం మరియు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తిరుపతి నగరపాలక కమీషనర్ నారపు రెడ్డి మౌర్య, తిరుపతి ఎస్పీ సుబ్బ రాయుడు, సంబంధిత అధికారులతో కలసి పాల్గొన్నారు. తిరుపతి నగరపాలక కమీషనర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వాహణకు ముందు మన జాతీయ జెండా కేవలం ప్రభుత్వ భవనాల పైన మాత్రమే ఎగురవేసేవారమని స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తీ చేసుకున్న నేపథ్యంలో గౌ.ప్రధాన మంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేయాలని, ర్యాలీలు, పోటీలు, మారథాన్ లు వంటివి జరిపి తద్వారా ప్రజలలో అవగాహన దేశ భక్తి, ఐకమత్యం పెంపొందించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉందని ప్రతి ఒక్క యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో లక్ష్యాలను ఏర్పరుచుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు టూరిజం శాఖ అధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపెంద్రనాత్ రెడ్డి, ప్రొఫెసర్ రజనీ, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సీసి క్యాడెట్లు, సంబందిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రెండు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

జోస్యం చెప్పారు.

## పథకాలన్నీ సకాలంలో వచ్చేవి

తాజాగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం అనకాపల్లి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన ఎంపీటీసీలు , జడ్పీటీసీలతో తాడేపల్లిలోని క్యాంపు ఆఫీసులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉండి ఉంటే సకాలంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని వర్గాలకు పథకాలు అందేవని గుర్తు చేశారు. మీ జగనే ఉండి ఉంటే.. ఈపాటికే రైతు భరోసా అందేదని, స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడి తల్లికి అమ్మ ఒడి అందేదన్నారు. అలాగే, సున్నావడ్డీ నిధులు కూడా జమ అయ్యేవని, విద్యాదీవెన, వసతి దీవెన వచ్చేవని, మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా వచ్చి ఉండేవని, చేనేతలకు నేతన్న నేస్తం కూడా వారి అకౌంట్లలో ఇప్పటికే జమ అయ్యేదని గుర్తు చేశారు. ప్రతి ఏటా ఆగస్టు నెలాఖరునాటికి ఇవన్నీ వైసీపీ ప్రభుత్వం ఇచ్చేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తాను అధికారంలో లేకపోవడం వల్ల ఈ పథకాలన్నీ లబ్ధిదారులకు దూరం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి మంచి చేశామని, చేసిన మంచి ఎక్కడికీ పోదని, వచ్చే ఎన్నికలు మనకు శ్రీరామరక్ష అని జగన్ పేర్కొన్నారు.

## రెడ్ బుక్ పాలన

శాంతి భద్రతలు క్షీణించాయని రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికైనా , ఏ పార్టీకైనా కష్టాలు ఎల్లకాలం ఉండవు. చీకటి తరువాత వెలుగు ఉంటుందని జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రజలకు ఆశ చూపి గెలిచారని, అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నైజం బయటపడిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఉన్నా అప్పట్లో తన ప్రభుత్వం సాకులు చూపలేదని, మాట తప్పుకుండా మేనిఫెస్టో పొందుపరిచినవి అన్నీ అమలు చేశామని జగన్ పేర్కొన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకి కట్టుబడి పనిచేశామన్నారు. ఎన్నికలు వచ్చేసరికి ఈ మంచే శ్రీరామ రక్ష అని నమ్మామని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. తాను పలావు ఇచ్చానని.. బాగానే చూసుకున్నాననని ప్రజలు అంటున్నారన్నారని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు బిర్యానీ పెడతానని మోసం చేస్తున్నాడని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ప్రజలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని జగన్ విమర్శించారు.

## ప్రతి అడుగులో మోసం

విద్యార్థులకు విద్యాదీవెన కింద ఫీజురియింబర్స్‌మెంట్, వసతి దీవెన సకాలంలో వచ్చేదన్నారు. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా వచ్చి ఉండేదన్నారు. ఇంటికే వచ్చి పథకాలు అందించే పరిస్థితి పోయిందన్నారు. జన్మభూమి కమిటీల చుట్టూ, టీడీపీ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రతి అడుగులో మోసం కనిపిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఒక్క పైసా ఇవ్వడం లేదని ఇప్పటికే రూ.1600 కోట్ల బకాయిలు ఉన్నాయని జగన్ గుర్తు చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందన్నారు. చంద్రబాబు మోసాలను చూస్తున్న ప్రజల్లో ఆగ్రహం మొదలవుతోందన్నారు. 2029లో మళ్లీ మన పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని జగన్ అన్నారు.

# హైదరాబాద్ ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టుపై సర్కార్ స్పెషల్ ఫోకస్

పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. భూసేకరణ పరిహారానికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు భూములు కోల్పోతున్న రైతులకు సరైన పరిహారం అందేలా జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. భూముల మార్కెట్ విలువ ఆధారంగా రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. సమీక్షకు రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీశాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఇదిలా ఉంటే ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో రీజినల్ రింగు రోడ్డుపై కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన నితిన్ గడ్కరీ తెలంగాణ సర్కార్ భూసేకరణ చేసి ఇచ్చిన తర్వాతే రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం హైదరాబాద్ చుట్టూ రూ.17 వేల కోట్లతో రింగు రోడ్డు మంజూరు చేసినట్టుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణపై వేగం పెంచింది.

# మూడో ప్రపంచ యుద్ధమేనా.?

హెజ్బొల్లా సీనియర్ కమాండర్ ఫొద్ షుక్రులను లెబనాన్‌లోనూ హత్యకు గురయ్యారు. వీటికి ప్రతీకారం తప్పక తీర్చుకుంటామని ఇరాన్ ప్రతిజ్ఞ చేసింది. దీంతో ఏం జరుగుతుందోననే ఆందోళన నెలకుంది. ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా సహా పశ్చిమ దేశాలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇజ్రాయేల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ప్రయత్నాలకు మద్దతుగా సంయుక్త ప్రకటన జారీ చేసిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సహా ఐదుగురు ప్రపంచ నాయకులు ఇరాన్ సంయమనం పాటించాలని కోరారు. అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు ఉద్రిక్తతలను తగ్గించడానికి, తదుపరి హింసను నిరోధించడానికి కృషి చేస్తున్నాయి. బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కాల్జ్‌లు ఇరాన్ నూతన అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు సహకరించాలని కోరారు. మరోవైపు, గాజాలో కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు గురువారం పునఃప్రారంభం కానున్నాయి. మధ్యవర్తిత్వం వహిస్తున్న ఈజిప్ట, ఖతార్‌లు ఇజ్రాయేల్, హమాస్ మధ్య సయోధ్యకు ప్రయత్నిస్తున్నాయి

. అయితే, ఇరాన్ దాడికి తెగబడితే చర్చలు ఆగిపోకతప్పదని శ్వేతసౌధం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా పొరుగున ఉన్న లెబనాన్‌పై గస్తీని పెంచిన ఇజ్రాయెల్ సైన్యం రోజువారీ లక్షిత దాడులను కొనసాగిస్తోంది. ఇజ్రాయేల్ మిలిటరీ ప్రతినిధి డేనియల్ హగారి మాట్లాడుతూ హెజ్బొల్లాకు ఆశ్రయంగా మారిన లెబనాన్‌పై గగనతల గస్తీ పెంచినట్లు తెలిపారు. ముప్పు నుంచి తప్పించుకోడానికి దాడులు కొనసాగుతున్నాయని ప్రకటించారు. ఇక, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఉన్నతాస్థాయి అధికారులతో ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ హెర్జి హాలేవీ సమీక్ష నిర్వహించారు. ప్రత్యర్ధి దాడులు, రక్షణ రెండింటిపై ఆయన దృష్టి సారించారు. అటు, ఇజ్రాయేల్‌కు మద్దతు విషయంలో కట్టుబడి ఉన్నామని అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ప్రకటించింది. పశ్చిమాసియాకు గైడెడ్ మిసైల్ సబ్-మెరైన్ యూఎస్ఎష్ జార్జియా, అదనపు యుద్ధ విమానం, క్షిపణి రక్షణ నౌకలను మోహరించాలని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ 3 ఆదేశించారని పెంటగాన్ అధికార ప్రతినిధి జనరల్ పాట్రిక్ రైడర్ ధ్రువీకరించారు.

# కోల్‌కతా డాక్టర్‌పై హత్యాచారం కేసు సీబీఐకి బదిలీ

మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో జరిగిన ఈ ఘటనపై బెంగాల్ హైకోర్టు సీరియస్ అయ్యింది. వెంటనే కేసును సీబీఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది ధర్మాసనం. అంతేకాదు ఇప్పటి వరకు కేసుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను సీబీఐకి విధిగా అందజేయాలని కోల్‌కతా పోలీసులను ఆదేశించింది. కోర్టు సమక్షంలో కేస్ను విచారణ చేయాలని మృతురాలి తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్‌తో పాటు చాలామంది ఘటనపై సీబీఐతో విచారణ చేయించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌లను విచారణకు స్వీరించిన ధర్మాసనం విచారణ పద్ధతిలో చాలా లోపాలున్నట్లుగా గుర్తించింది. ఘటన జరిగి ఐదు రోజులు కావొస్తున్నప్పటికీ కేసులో ఎలాంటి పురోగతి లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ ఇదే పద్ధతిలో జరిగితే కీలకమైన సాక్ష్యాలు లేదా రుజువులు తారుమారు అయ్యే ప్రమాదం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఇదెలా ఉంటే కోల్‌కతా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య దేశాన్ని కుదిపేసింది. దేశ వ్యాప్తంగా రెసిడెంట్ డాక్టర్లు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.

డ్యూటీలో ఉన్న డాక్టరు అత్యాచారంకు గురికావడం అత్యంత దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. సీబీఐతో విచారణ చేయించాలని రెసిడెంట్ డాక్టర్ల సంఘం జాయింట్ సెక్రటరీ డాక్టర్ ప్రణీత్ రెడ్డి డిమాండ్ చేశారు. సత్వరమే బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ చేయడమే సబబని భావించిన హైకోర్టు ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది.

# కేజ్రీవాల్, కవితకు కస్టడీ పొడిగింపు

సెప్టెంబర్ రెండో తేదీ వరకు కోర్టు పొడిగిస్తున్నట్టు కోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కొంటూ వీరిద్దరు అరెస్ట్ అయ్యారు. వీరిద్దరూ గడిచిన కొన్నాళ్ల నుంచి జైలులోనే ఉన్నారు. ప్రస్తుతం తీహాడ్ జైలులో ఉన్న ఈ ఇద్దరి నేతలు కస్టడీ గడువు ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఇరుపక్షాలకు చెందిన లాయర్లు వాదనలు వినిపించారు. ఇరువాదనలు విన్న కోర్టు జడ్జి మరోసారి కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కవిత తరపున కీలక వాదనలు వినిపించిన మోహిత్‌రావ్

ఎమ్మెల్సీ కవిత తరపున రౌస్ అవెన్యూ కోర్టులోని ప్రత్యేక జడ్జి ఎదుట న్యాయవాది మోహిత్ రావ్ కీలక వాదనలు వినిపించారు. సాక్షులను ఒత్తిడి చేసి తప్పుడు వాంగ్మూలాలను నమోదు చేశారంటూ కవిత తరపు న్యాయవాది మోహిత్ రావ్ పేర్కొన్నారు. సాక్ష్యులు, అప్రూవర్ల వాంగ్మూలం నమోదు చేసిన సమయంలో చిత్రీకరించిన వీడియోలు, ఆడియోలను తమకు ఇవ్వాలంటూ ఈ సందర్భంగా న్యాయవాది మోహిత్ రావ్ కోర్టును అభ్యర్థించారు. ఒత్తిడి చేసి నమోదు చేసిన వాంగ్మూలాలు చెల్లుబాటు కావని స్పష్టం చేశారు. శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కవితపై ఈడీ ఆరోపణలు చేయడం సరికాదంటూ వాదించారు. శరత్ చంద్రారెడ్డితో ఏవో లావాదేవీలు జరిగినట్టు ఈడీ పేర్కొంటోందని, కానీ, అనేక ఏళ్ల నుంచి వారి మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలని న్యాయవాది మోహిత్‌రావ్ కోర్టును కోరారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీల ఆధారాలు ఉన్నట్టు తెలిపారు. ఈ కేసులో కోర్టు కీలక అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు మరోసారి కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలను జారీ చేసింది.

# తీర్పు మరోసారి వాయిదా

వంద గ్రాములు అదనంగా ఉందనే కారణంతో వినేశ్ ఫొగాట్‌పై ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ అనర్హత వేటు వేశాయి. ఈ నిర్ణయాన్ని భారత రెజ్లర్ వినేష్ ఫొగాట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్) సవాలు చేసింది. వినేష్ అభ్యర్థనపై తొలుత ఆగస్టు 10న తీర్పును వెల్లడిస్తామని కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ ప్రకటించింది. కానీ, తీరా సరిగ్గా ఆ సమయం వచ్చేసరికి ఆగస్టు 13కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. మంగళవారమైనా తీర్పు వస్తుందని ఆశించిన భారత అభిమానులకు మరోసారి నిరాశ కలిగే వార్త చెప్పింది సీఏఎస్. తీర్పును మరోసారి వాయిదా వేసింది. 100 గ్రాములు అదనపు బరువు ఉందనే కారణంగా 50 కిలోల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో ఫైనల్ ఆడకుండా వినేష్‌పై అనర్హత వేటు పడింది. అయితే కనీసం తనకు రజత పతకమైన ఇవ్వాలని 29 ఏళ్ల వినేష్.. సీఏఎస్‌కు అప్పీల్ చేసింది. ఒకవేళ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ ఇచ్చే తీర్పు వినేష్ ఫొగాట్‌కు అనుకూలంగా వస్తే ఆమెకు రజత పతకం దక్కుతుంది. నిర్ణయాన్ని ఆగస్టు 16కు వాయిదా వేసింది సీఏఎస్. ఇక అనర్హత వేటుకు గురి కావడం పట్ల వినేష్ ఫొగాట్ తీవ్ర మనస్తాపానికి గురైంది. ఏకంగా రెజ్లింగ్ కెరీర్‌కే గుడ్‌బై చెప్పేసింది. పారిస్ 2024 ఒలింపిక్స్‌తో కలిపి వినేష్ ఫొగాట్ ఇప్పటివరకు మూడు సార్లు ఒలింపిక్ పోటీల్లో పాల్గొంది. 2016 రియో ఒలింపిక్స్‌లో గాయం కారణంగా వినేష్ ఫొగాట్ పోటీ నుంచి తప్పుకుంది. పతక ఆశలతో 2020 టోక్యో ఒలింపిక్స్ బరిలోకి దిగి క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో 50 కేజీలో ఫ్రీస్టైల్ విభాగంలో ఫైనల్ చేరినా దురదృష్టవశాత్తు పతకానికి దూరమైంది.

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కంపెనీ విస్తరణ

హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న వేళ.. పలు అంతర్జాతీయ కంపెనీలు నగరానికి విచ్చేస్తున్నాయి. ఇక్కడ కూడా తమ కార్యాలయాలను స్థాపించి వాటి సేవలను విస్తరిస్తున్నాయి. ఇప్పటికే.. నగరంలో దిగ్గజ ఐటీ కంపెనీలు తమ ఆఫీసులను స్థాపించి.. వేల ఉద్యోగులను రిక్రూట్ చేసుకోగా కొన్ని తమ బ్రాంచ్‌లను మరింతగా విస్తరిస్తున్నాయి. ఇందులో భాగంగా మరో ఐటీ దిగ్గజ కంపెనీ తన సేవలను విస్తరిస్తోంది. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులు ఆహ్వానించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో తమ క్యాంపస్ విస్తరణకు ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీ కాగ్నిజెంట్ అంగీకరించింది. కేవలం అంగీకరించటమే కాదు విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు తిరిగి వచ్చే రోజునే కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన కూడా చేస్తోంది. నాడే శంకుస్థాపన చేస్తుడటం విశేషం. అమెరికా పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా కాగ్నిజెంట్ సంస్థ పది రోజుల్లోనే కొత్త క్యాంపస్ విస్తరణకు శ్రీకారం చుట్టడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 లక్షల చదనపు అడుగుల కొత్త క్యాంపస్ నెలకొల్పి అదనంగా 15 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త క్యాంపస్ ఫోకస్ చేస్తుందని ఒప్పందం సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. టూర్ ముగించుకుని ఆగస్టు 14వ తేదీన ఉదయం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కాగా వచ్చీ రాగానే కాగ్నిజెంట్ కంపెనీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీఈవో రవి కుమార్ కూడా హాజరవనున్నారు. కాగా 1994లో చెన్నై కేంద్రంగా ఆవిర్భవించిన కాగ్నిజెంట్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో కూడా తన బ్రాంచ్ స్థాపించి 2002 నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. కాగ్నిజెంట్‌కు హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే 5 క్యాంపస్లు ఉండగా దాదాపు 57 వేల మంది ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్‌కు పేరుంది. ప్రస్తుతం ఇంకే క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది.

# రైతు రుణమాఫీ అంతా బూటకమే

తెలంగాణ ప్రజలు కేవలం కేసీఆర్ ను ఓడించాలని భావించి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. అంతేగానీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు చేస్తారని, ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయలేదని అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ 71 లక్షలు, ప్రభుత్వం లెక్కలో 64 లక్షలు

వరంగల్ లో పర్యటిస్తోన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం తెలంగాణలో 71 లక్షల మంది రైతులు రుణాలు తీసుకున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఎల్‌బీసీ లెక్కలను పక్కనపెట్టారు. కేవలం 64 లక్షల మందికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, చివరికి లబ్దిదారుల సంఖ్యను 49 లక్షలకు కుదించారు.

విధివిధానాల పేరుతో రుణాలు తీసుకున్న రైతులపై అనేక ఆంక్షలు విధించారు. కానీ రైతు రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోందని' మండిపడ్డారు. రైతుల రుణమాఫీ విషయానికి వచ్చేసరికి ప్రచారానికి తగ్గట్టు రుణమాఫీ జరగడం లేదని ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో 11 లక్షల 50 వేల మందికి రుణమాఫీ కావాలన్నారు. అందుకోసం 6,094 కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి విడుదల చేశారు. అనంతరం రెండో విడతలో రుణమాఫీలో భాగంగా రూ.1 లక్షా 50 వేల లోపు రుణమాఫీకి 18 లక్షల మంది లబ్దిదారులున్నారు. వీరికి రుణమాఫీ కోసం 6000 కోట్లు విడుదల చేశారని ఈటెల పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతు రుణమాఫీ మొదటి, రెండో విడత ప్రక్రియలో చాలా మంది రైతులకు అన్యాయం జరిగిందని ఈటెల రాజేందర్ ఆరోపించారు.

## 49 లక్షల మందికి రుణమాఫీ ఎలా.?

మూడో విడతతో కలుపుకొని మొత్తంగా 22 నుండి 23 లక్షల మందికి మాత్రమే రుణమాఫీకి అర్హులయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు 49 లక్షల మందికి రుణమాఫీ ఎలా జరుగుతుందో చెప్పాలని ఈటల డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రుణమాఫీ చేసేశామని ప్రచారం చేసుకుంటుంటే, మరోవైపు రుణమాఫీ డబ్బులు అకౌంట్లో పడక.. వడ్డీ డబ్బులు కూడా కట్టడం లేదంటూ బ్యాంకులు రైతులను అడుగుతున్నాయని చెప్పారు.

రుణమాఫీ జరగక, అయోమయంలో వేలాది రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఈటల అన్నారు. రేషన్ కార్డు ఆధారంగా, ఐటీ రిటర్న్స్ పేరుతో, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు అంటూ భారీ సంఖ్యలో రైతులకు రుణమాఫీలో కోతలు పెట్టారని ఈటల విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రైతు బంధు పేరుతో రూ.5 వేలు ఇస్తే, తాను రూ.7,500 ఇస్తానని చెప్పి.. ఖరీఫ్ మూడు నెలలు కావొస్తున్నా రైతులకు డబ్బులు అందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం కోసం 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులు చేస్తామని చెప్పారంటూ ఈటల విమర్శించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చకుండా, ప్రజల్ని తప్పు దోవ పట్టించేలా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. హామీ ఇచ్చినట్లుగా అందరికీ రుణమాఫీ జరగకపోతే, రైతులతో కలిసి బీజేపీ పోరాడుతుందని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

# మళ్లీ మొదలైన దానం దాదాగిరి

## హైడ్రాను కమ్ముతున్న రాజకీయ పాగ

- పార్టీ మారినా సరే తీరు మార్చుకోని దానం
- సీనియర్ ఐపీఎస్ అధికారినే బెదిరించే ప్రయత్నం
- చేసింది తప్పు అయినా ఎదురుతిరిగే ధోరణి దానం
- మొన్న అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలపై వివాదాస్పద వ్యాఖ్యలు
- తాజాగా హైడ్రా కమిషనర్ పైనే విమర్శలు
- దానం పోకడపై గ్రేటర్ వాసుల మండిపాటు
- తీరు మార్చుకోకపోతే హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో భూకబ్జాలు, బెదిరింపులు, చెరువులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు, నాలాలను కబ్జా చేసే వాళ్లను అడ్డుకునేందుకు ఏర్పడిన సంస్థ హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ). అలాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థకు కమీషనర్'గా పోస్టింగ్ తీసుకున్న సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్'నే బెదిరించే స్థాయికి చేరుకున్నాడు మాజీ బీఆర్ఎస్ నేత, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్. కబ్జాలు చేయడమే ప్రజా ప్రతినిధుల హక్కుగా దానం తీరు ఉందని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ప్రతినిధులు అవినీతి అక్రమాలు చేయాలని రాజ్యాంగంలో రాసిపెట్టినట్లుగా వ్యవహరించడం ప్రజాప్రతినిధులకు సర్వసాధారణంగా మారింది.

### దానంపై కేసు నమోదు...

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దానం నాగేందర్ మీద కేసు నమోదు చేయించింది హైడ్రా. అయితే దీనిపై స్పందించిన దానం, ప్రహరీ గోడ కూల్చివేత, తనపై నమోదైన కేసుపై అధికారులకే ప్రివిలైజ్ నోటీసులు ఇస్తానని వెల్లడించారు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రహరీ గోడ కూల్చివేసిన ఘటనకు సంబంధించి తనపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరి హిల్స్‌లో స్థానిక ప్రజలకు ఇబ్బంది ఉండకూడదనే తాను అక్కడకు వెళ్లానన్నారు. అయితే ప్రజాప్రతినిధిగానే తాను అక్కడకు వెళ్లానని చెప్పారు. ఈ విషయంలో తనను అడ్డుకునే అధికారం ఏ అధికారికీ లేదని బుకాయిస్తున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలు తీర్చడమే తన బాధ్యత అన్నారు. కేసులు తనకు కొత్తేమీ కాదన్నారు. అలాగే అధికారులను బెదిరించడం తిట్టడం కార్యకర్తలను ప్రజల్ని కట్టేలతో కొట్టడం కూడా కొత్తేమీ కాదు దానంకు.
హైదరాబాద్ మహానగరంలో నాలాలు, చెరువుల కబ్జా ఆక్రమణలపై హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగిస్తోంది. అక్రమ నిర్మాణాల్లో పూర్తిగా రాజకీయ హస్తం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### రాక్షస క్రీడ...

హైదరాబాద్‌లోని పార్కులు, నాలాలు, సరస్సుల్లో ఆక్రమణల తొలగించడానికి ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలకు సొంత పార్టీ ఎమ్మెల్యేలు అడ్డుకోవడం తో హైడ్రాకు రాజకీయ నాయకులు అడ్డం పడుతున్నారు.

### కాంపౌండ్ వాల్ కూల్చివేత...

జూబ్లీహిల్స్ రోడ్ నెం.69 పరిధిలోని నందగిరి హిల్స్‌లోని కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారన్న ఆరోపణలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు పెట్టారు. గురు బ్రహ్మ నగర్ ప్రాంతానికి చెందిన కొందరు అక్రమంగా చొరబడి కాంపౌండ్ వాల్ ను కూల్చివేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌ఛార్జ్ వి.పాపయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలోనే కూల్చివేశారని, పైగా దగ్గరుండి మరీ నిందితులను రెచ్చగొట్టారని ఆరోపించారు.
జీహెచ్ఎంసీకి చెందిన భూమిలో ఉన్న గోడను కూల్చివేశారని, దీంతో రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారి ఫిర్యాదులో పొందిపర్చారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు దానం నాగేందర్ పై కేసు నమోదు చేశారు. అయితే ఈ వ్యవహారం వెనుక హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఉన్నారన్న అక్కసుతో దానం నాగేందర్ ఆయనపై ఆరోపణలు గుప్పిస్తున్నారు.

### నన్నేం చేయలేరు : దానం

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏవీ రంగనాథ్ పై మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏవీ రంగనాథే కాదు, తనను ఎవ్వరూ ఏం చేయలేరని బీరాలు పలుకుతున్నారు. ఉన్నత అధికారుల పైనే బహిరంగంగా తిరగబడుతున్నారంటే ఇక కిందిస్థాయి అధికారుల పరిస్థితి ఏమిటో

### కమిషనర్ పోస్ట్ ఇష్టం లేదేమో..

జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవీ ఇష్టం లేనట్లు ఉందని, అందుకే తనపైన కేసు పెట్టారన్నారు. ఇలా అధికారులను బెదిరించడం పై గ్రేటర్ హైదరాబాద్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నేను లోకల్...

అధికారులు వస్తుంటారు పోతుంటారని, తాను మాత్రం లోకల్ అంటున్నారు. తనను ఎవడు ఏం చేయలేరన్నారు.
ప్రజాప్రతినిధిగా తనకు నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, తనను అడ్డుకునే అధికారం ఏ అధికారికి లేదన్నారు.

### హైడ్రా టార్గెట్ దానం ...

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా మరికొందరిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. నందగిరి హిల్స్?లో జీహెచ్ఎంసీకి చెందిన ప్రభుత్వ స్థలంలో ఉన్న ప్రహరీ గోడను ఆగస్ట్ 10న కొందరు దుండగులు కూల్చివేసినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ నిర్ధారించింది.

దానం సమక్షంలోనే గురు బ్రహ్మనగర్‌కి చెందిన గోపాల్ నాయక్, రాంచందర్ మరికొందరు కూల్చివేతలో భాగం అయ్యారని ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్‌ఛార్జ్ పాపయ్య పోలీసులకు కంప్లైంట్ ఇవ్వగా, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కేసులో ఏ3గా చేర్చారు. దీంతో దానం హైడ్రా సంస్థను చిందులు తొక్కుతున్నారు.

### హైడ్రాకు సీఎం రేవంత్ రెడ్డి ఛైర్మన్...

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న హైడ్రా సంస్థను, దాని కమీషనర్ ఏవీ రంగనాథ్ ను బెదిరిస్తున్న దానం నాగేందర్ పై సీఎం ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని గ్రేటర్ వాసులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి మాటల మనిషి కాదని, అవినీతి, అక్రమార్కుల భరతం పట్టాలని చెప్పి హైడ్రాకు నేతృత్వం వహిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.

### సీఎంపై నమ్మకం ఉంది...

అందువల్ల సీఎం రేవంత్ రెడ్డి పై తమకు విశ్వాసం ఉన్నట్లు హైదరాబాద్ వాసులు అంటున్నారు. చట్టానికి రాజకీయ నేతలు అతీతులు కాదన్న రాజ్యాంగం మేరకు ఎమ్మెల్యేగా ఉండి చట్ట వ్యతిరేక పనులు చేసిన దానం నాగేందర్ అండ్ టీంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని గ్రేటర్ ప్రజలు సీఎంను, హైడ్రా ముక్తకంఠంతో కమీషనర్ ఏవీ రంగనాథ్'ను కోరుతున్నట్లు సమాచారం.

## బాన్సువాడలోనూ

# ఉప ఎన్నిక తప్పదు

- పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
- నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్



**హైదరాబాద్ :** బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷–లకైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

## ఎసిబి నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు

- లంచం తీసుకోవాలంటేనే వణుకు పుట్టాలి
- ఎసిబి డిజి సివి ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** అవినీతికి పాల్పడే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ నుంచి తప్పించుకోలేరని తెలంగాణ ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. లంచం తీసుకుంటామనే ఆలోచన రాకుండా పని చేస్తున్నామని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా తెలియ చేయాలని అన్నారు. గత రాత్రి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చెందిన జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి రూ.8 లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కిన విషయాన్ని షేర్ చేస్తూ ఎక్స్ ఖాతాలో సీవీ ఆనంద్ ట్వీట్ చేశారు. 14 గుంటల భూమిని ధరణి పోర్టల్‌లో నిషేధిత భూముల జాబితా నుండి తొలగించుటకుగాను సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తదుపరి ఆ మొత్తాన్ని జాయింట్ కలెక్టర్‌కు అందచేశారు. ఫిర్యాదుదారుని నుండి నగర శివార్లలో డబ్బు తీసుకోవటం.. ఆపై క్షఖీఖీ దగ్గర జాయింట్ కలెక్టర్‌కు అందేలా జాగ్రత్త తీసుకున్నప్పటికీ, ఎసిబి టీమ్ రాత్రంతా ఎంతో చాకచక్యంగా అప్పటికప్పుడు ప్రణాళికలు మార్పు చేసుకుంటూ ఇద్దరిని ట్రాప్ చేశారని సీవీ ఆనంద్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ధరణి వెబ్‌సైట్‌లోని నిషేధిత జాబితా నుంచి తన భూమిని తొలగించాలని జక్కిడి ముత్యంరెడ్డి అనే రైతు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డిని కోరారు. అయితే ఈ పనిచేసేందుకు ఆయన రూ.8 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో రైతు ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.
రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పథకం ప్రకారం.. ఆ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు. సీనియర్ అసిస్టెంట్‌ను అధికారులు విచారించగా జేసీ భూపాల్‌రెడ్డి చెబితేనే డబ్బులు తీసుకున్నానని అధికారులకు చెప్పారు. వెంటనే జేసీకి అతనితో ఫోన్ చేయించారు. పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ వద్దకు ఆ డబ్బును తీసుకురావాలని చెప్పాడు. దీంతో మదన్‌మోహన్‌తోపాటు అక్కడికి వెళ్లిన ఏసీబీ అధికారులు.. అతని నుంచి డబ్బులు తీసుకుని తన కారులో పెట్టుకుంటుండగా జేసీ భూపాల్ రెడ్డిని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసిన అనంతరం.. ఇరువురి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో నాగోల్‌లోని భూపాల్ రెడ్డి ఇంట్లో రూ.16 లక్షల నగదు, కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# మాతో ఎంత తక్కువ గోక్కుంటే అంత మంచిది

- ఖమ్మం పౌరుషం గురించి మీకు, మీ మామకు బాగా తెలుసు
- 2026లోగా సీతారామ ప్రాజెక్టు మేమే పూర్తి చేస్తాం
- హరీశ్‌రావుకు మంత్రి పొంగులేటి కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖమ్మం జిల్లా రాజకీయంపై రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలు, వారి పౌరుషం, రాజకీయం గురించి మీకు, మీ మామకు బాగా తెలుసని ఎద్దేవా చేశారు. మాతో ఎంత తక్కువ గోక్కుంటే అంత మంచిదని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావును హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మంత్రులు ఉత్తమ్, కొండా సురేఖలతో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ మంత్రులపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు పొంగులేటి గట్టి కౌంటరే ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీతి, నిజాయితీతో పని చేస్తోందని, దాన్ని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అగ్ర నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ఖమ్మం ప్రజలు హరీశ్‌రావును గానీ ఆయన మామ కేసీఆర్ మాటలను గానీ ఏనాడూ నమ్మలేదని పొంగులేటి తేల్చి చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీని, దాని నాయకత్వాన్ని ఖమ్మం ప్రజలు విశ్వసించలేదన్నారు. ఇందుకు ఉదాహరణగా 2014, 2018, 2023 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే సీటే వచ్చిందని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్‌లోనూ మీరు ముక్కు నేలకు రాసినా, ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించరని కుండబద్దలు కొట్టారు. రానున్న రోజుల్లోనూ ఆ ఒక్క సీటు కూడా రాదని ధీమా వ్యక్తం చేశారు. 2026 ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

### మామా అల్లుళ్లు స్పందించరా...

సీతారామ ప్రాజెక్టు తమ హయాంలోనే నిర్మాణం అయ్యిందంటున్న గులాబీ పార్టీ, తమ ప్రభుత్వం దిగిపోయే సమయానికి కేవలం రూ.703 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని పొంగులేటి వివరించారు. అయితే రూ.18,300 కోట్ల అంచనా వ్యయంలో కేవలం రూ.703 కోట్లతోనే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో కేసీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టులో బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే మోటర్లు బిగించడం వెనుక కమీషన్ల దందా ఉందని పొంగులేటి మండిపడ్డారు. తమకు ధైర్యం ఉందని, ఎలాంటి భేషజాలకు పోకుండా గత ప్రభుత్వం మొదలు పెట్టిన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా తీసుకెళ్తున్నామని, అలాగే వాటిని పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే హరీశ్‌రావు ఉచిత సలహాలు ఎవరికి ఇస్తున్నారని మంత్రి నిలదీశారు.

### కేటీఆర్‌ను ఇరికించేందుకు హరీశ్ కృషి : ఉత్తమ్ కుమార్



సీతారామ ప్రాజెక్టు 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తైనట్లు హరీశ్‌రావు చెప్పడం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భగ్గుమన్నారు. సీడబ్ల్యూసీ అనుమతులను తమ సర్కారే తీసుకువచ్చిందని చెబుతున్నారని, కానీ తుది అనుమతులు రాలేదని ఉత్తమ్ చెప్పారు.
కాంగ్రెస్ మంత్రులు నెత్తిమీద నీళ్లు చల్లుకుంటున్నారని పదేపదే హరీశ్ రావు అనడం చూస్తుంటే కేటీఆర్‌ను ఇరికించేందుకే కృషి చేస్తున్న సంగతి తెలుస్తోందన్నారు. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు మంచినీళ్లు తీసుకువచ్చే ప్రాజెక్టు గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిర్మాణం అయ్యిందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలలకే హైదరాబాద్‌కు వచ్చిన నీళ్లను కేటీఆర్ నెత్తిన చల్లుకున్నారని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన నీళ్లను కేటీఆర్ చల్లుకున్నారని ప్రజలకు గుర్తు చేసేందుకే హరీశ్‌రావు ఇలా మాట్లాడుతున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588